
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 21 | డిసెంబర్ | 2025 | పేజీలు: 08





## "మీ డబ్బు మీ సొంతం"

**ఆర్థికహక్కులపై భరోసా**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** ఆర్థికహక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. శనివారం ఉదయాదిత్య భవన్ లో జిల్లా బ్యాంకర్లు, ఖాతాదారులతో అన్ క్లైమెడ్ ఖాతాల పై సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు ,ఫిక్స్డ్ డిపాజిట్లు ,రికరింగ్ డిపాజిట్లు, షేర్లపై వచ్చే డివిడెండ్లు ..మిగతా 2లో

## యూరియా ఇక సులభతరం

**ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు మేలు**

**ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌పై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన యూరియా యాప్ వినియోగంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు సులభంగా యూరియా పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకు ఈ యాప్ పై ఖచ్చితంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు సులభంగా తమకు కావల్సిన యూరియా పొందగలుగుతారని..మిగతా 2లో



## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**క్రీడలతో మానసిక ఉల్లాసం**

**హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌ను తనిఖీ చేసిన కలెక్టర్**

**విద్యార్థులకు అవసరమయ్యే క్రీడా సామాగ్రిని అందజేస్తాం**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, అందుకు కావలసిన పరికరాలు, గ్రౌండ్ వంటి సౌకర్యాలను అందిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ..మిగతా 2లో

**రహదారి భద్రతతో**

## ప్రమాదాలకు చెక్

**రహదారి భద్రత నియమాలు పాటించాలి**






**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించే వారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారు లందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల..మిగతా 2లో



## అప్రమత్తతతోనే ప్రాణ నష్టానికి కట్టడి

**22న 6 ప్రదేశాల్లో మాక్ డ్రిల్**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** భారీ వర్షాలు, వరదలు కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, చెరువులు పొంగి ప్రవహించడం వలన ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా విపత్తుల నిర్వహణపై ఈ నెల 22వ తేదీన జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల ననుసరించి జిల్లాలో 6 ప్రదేశాలలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని ..మిగతా 2లో



## రహదారి భద్రతతో ప్రమాదాలకు చెక్

**మొదటి పేజీ తరువాయి...**

నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కాబట్టి వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది మరణిస్తున్నారన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపినట్లే అన్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, వాలంటీర్ ఆర్గనైజేషన్ వారిని భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ దేశ్యా నాయక్, డి టీ ఓ మానస, డి ఎం హెచ్ ఓ సాయినాథ్ రెడ్డి, పంచాయత్ రాజ్ ఈ ఈ మల్లయ్య, ఐ ఆర్ ఏ డి డి ఆర్ ఎమ్ మురళి కృష్ణ,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "మీ డబ్బు మీ సొంతం"

**మొదటి పేజీ తరువాయి...**

మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, ఇన్సూరెన్స్ పాలసీల మెచ్యూరిటీలు, డెత్ క్లెయిమ్‌లు, పోస్టాఫీస్ పథకాలు తదితర ఆర్థిక ప్రయోజనాలు చాలా చోట్ల సరైన సమాచారం లేకపోవడం వల్ల క్లెయిమ్ చేయకుండా మిగిలిపోతున్నాయని అన్నారు. ప్రజలు తమ పేరుపై ఉన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు, మర్చిపోయిన ఖాతాలు, నిలిచిపోయిన డివిడెండ్లు వంటి అంశాలపై తప్పనిసరిగా తెలుసుకోవాలని చెప్పారు. కొందరు ఖాతాదారులు చిరునామా మార్పు, ఫోన్ నంబర్ మార్పు,నామినేషన్ లేకపోవడం, కేవైసీ పూర్తి చేయకపోవడం వంటి కారణాలతో తమ సొంత డబ్బును పొందలేక పోతున్నారని, ఈ నేపథ్యంలో ప్రతి ఖాతాదారు తన బ్యాంకు ఖాతా వివరాలు అప్డేట్ చేసుకోవాలని, నామినీని తప్పనిసరిగా నమోదు చేయాలని,షేర్లు, మ్యూచువల్ ఫండ్లకు సంబంధించి డీమ్యాట్ ఖాతా వివరాలు సరైనవిగా ఉంచాలని,బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇన్సూరెన్స్ సంస్థలు, పెట్టుబడి సంస్థలు గ్రామీణ ప్రాంతాల వరకు ఆర్థిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఆన్ క్లెయిమెడ్ డబ్బును క్లెయిమ్ చేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని,ఇందుకు అవసరమైన పత్రాలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, కార్మికులు, రైతులు వంటి వర్గాలకు తమ పేరుపై ఉన్న పొదుపులు, పెట్టుబడులు, బీమా లాభాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీల విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందించడంలో నల్గొండ జిల్లా మొదటి స్థానం లోకి రావడానికి బ్యాంకర్ల కృషి అభినందనీయమన్నారు. ఒక్క నల్గొండ జిల్లా బ్యాంకుల లోనే 66 కోట్ల రూపాయల ఆన్ క్లెయిమెడ్ నిధులు ఉంటే, భారతదేశ మొత్తం అన్ని బ్యాంకుల్లో కలిసి సుమారు 2500 కోట్లు రూపాయల ఆన్ క్లెయిమెడ్ నిధులు ఉంటాయని, వాటిని వినియోగించు కోవాలనిచెప్పారు. "మీ డబ్బు మీ సొంతం" చేసుకోవాలని, దీనిపై బ్యాంక్ అధికారులు ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని, ప్రసార మాధ్యమాల ద్వారా మీడియా ద్వారా ప్రచారం చేయాలని చెప్పారు.సైబర్ నేరగాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఒక ఖాతాదారునికి సంబంధించి 18 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా కాపాడినందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రం ,ప్రకాశం బజార్ లోని ఎస్బిఐ మేనేజర్ మైత్రిని అభినందించి జ్ఞాపిక అందజేశారు. అలాగే మర్చిపోయిన తన అన్క్లైమ్డ్ ఖాతాలో ఉండిపోయి తిరిగి పొందిన ఖాతాదారునికి చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్బిఐ జిఎం ఎంజీ సుప్రభాత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, హౌసింగ్ పిడి రాజకుమార్, ఎస్బిఐ ఆర్ఎం శివకృష్ణ , టిజి బిఆర్ ఎం విజయ్ కుమార్ , నాబార్డిపిఎం వినయ్ , ఎల్డిఎం శ్రామిక్ పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులకు తెలియజేశారు. శనివారం జిహెచ్ఎంసి తూంకుంట సర్కిల్ పరిధిలోని హకీంపేట్ లో గల తెలంగాణ ప్రభుత్వ క్రీడల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్లో ఎంతమంది విద్యార్థులున్నారని, ఏయే స్పోర్ట్స్ ఉన్నాయని, కోచ్ లు బాగా ప్రాక్టీస్ చేయిస్తున్నారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, వారికి ఆసక్తి ఉన్న క్రీడల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న స్పోర్ట్స్ కాకుండా అదనంగా ఏమేమి స్పోర్ట్స్ కావాలని విద్యార్థులను అడుగగా, బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, స్కేటింగ్, రైఫిల్ షూటింగ్, వాలీబాల్, సైక్లింగ్, హాకీ వంటి క్రీడలకు అవసరమైన గ్రౌండ్, స్పోర్ట్స్ పరికరాలను విద్యార్థులు



కావాలని కోరగా కలెక్టర్ పరిశీలించి అందజేస్తామని తెలిపారు. అంతర్జాతీయ క్రీడల పోటీల వరకు వెళుతున్న విద్యార్థులపై ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపై 4 నుండి 5 లక్షల వరకు ఖర్చు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. కోచ్ లు ఎంత శిక్షణ ఇచ్చినప్పటికి మీకు చిత్తశుద్ధి, అంకితభావం స్వీయ క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. రోజు రోజుకు మన ఆలోచనలు, అభిప్రాయాలు మారుతుంటాయని వాటిని ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ముందుకు వెళ్లాలని వివరిస్తూ, మీరు శ్రద్ధగా బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో మీకు ఉద్యోగ పరంగా గాని, వ్యాపార పరంగా గాని అవసరమైన సహాయాన్ని తప్పకుండా అందిస్తానని కలెక్టరు విద్యార్థులకు హామీ ఇచ్చారు. సివిల్స్ చేయాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఎప్పుడైన సరే అందుబాటులో ఉంటూ మీకు కావలసిన అవసరమైన మార్గనిర్దేశాన్ని సలహా, సూచనలను అందిస్తానని కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి విద్యార్థులకు తెలియజేశారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం జెమ్నాస్టిక్ హాల్, గ్రౌండ్స్ ను కలెక్టర్ సందర్శించారు.

# అప్రమత్తతతోనే ప్రాణ నష్టానికి కట్టడి

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ఈ నెల 22 న నిర్వహించనున్న మాక్ డ్రిల్ నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వి.సి.కానారేన్స్ హాల్ లో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్%డ%బి ,పరిశ్రమల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాక్ డ్రిల్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జిల్లాలో జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో వరదల వలన లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం,ఆసుపత్రి గ్రౌండ్ ఫ్లోర్ లో వరదలు వస్తే ఏ విధంగా విపత్తు నిర్వహణ చేస్తారు. కృష□ సాగర్ చెరువులో నీటి మట్టం పెరిగి వ్యక్తి కొట్టుకుపోవడం, మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ పరిధిలో రామయ్య బౌలిలో వర్షం వరద నీరు ఇండ్లలోకి చేయడం, దివిటీపల్లిలో అమర రాజా బ్యాటరీ కి వెళ్ళే రోడ్డు తెగిపోవడం, మోదెం కుంట చెరువు నీటి మట్టం పెరిగి లోతట్టు కాలనీలు జలమయం కావడం, కృష□ సాగర చెరువు వద్ద పశువులు వరదలు సంభవించినప్పుడు చిక్కుకుపోవడం వంటి



సంఘటనలు సంభవిస్తే వివిధ శాఖల అధికారులు ఈ విధంగా స్పందించి సహాయక చర్యలు చేపడతారు మాక్ డ్రిల్ లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

ఈ మాక్ డ్రిల్‌లో వరదల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు, పార సహాయక చర్యలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, గాయపడిన వారికి తక్షణ వైద్య సేవలు అందించే విధానాలపై ప్రాయోగికంగా అవగాహన కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక, ఆరోగ్య , మునిసిపల్, పరిశ్రమల శాఖతో పాటు ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ద ృష్టిలో పెట్టుకుని ఈ మాక్ డ్రిల్ స్వారా అవగహన కల్పించనున్న ట్లు ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులు లేదా పారిశ్రామిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించడమే లక్ష్యంగా ఇటువంటి మాక్ డ్రిల్లు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్.పి ఎన్ బి.రత్నం, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్,జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.మధు సూదన్ గౌడ్, జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె.కృష్ణ,ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ లు,తహశీల్దార్ లు పాల్గొన్నారు.

# యూరియా ఇక సులభతరం

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. యాప్ వాడకంలో రైతులకు సహాయపడాలని చెప్పారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ, ఎంత మొత్తంలో అందుబాటులో ఉందో సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. యూరియా, ఎరువుల వాడకంపై రైతులకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ ఉండాలని తెలిపారు. వారు సాగు చేస్తున్న పంట,



విస్తీర్ణం ను బట్టి మాత్రమే రైతులు యూరియా వినియోగించేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అధిక మోతాదులో యూరియా వల్ల కలిగే నష్టాలను వారికి వివరించాలని తెలిపారు. యూరియా వినియోగం శాస్త్రీయంగా ఉండాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల పొందే ఆర్థిక లాభాలను రైతులకు వివరించి, పెద్ద మొత్తంలో రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు చేసేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, డిఎస్ఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను సత్కరించిన ఎంపిడిఓల బృందం

**జిల్లా కలెక్టర్ అభినాష్ అభినవ్‌కు అభినందనలు**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ అభినాష్ అభినవ్ ను అన్ని మండలాల ఎంపీడీవోలు శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అభినందించారు. ఎంపీడీవోలు పుష్పగుచ్ఛాలను అందిస్తూ, శాలువులతో సన్మానించారు. అలాగే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ను కూడా ఎంపీడీవోలు శాలువాతో సన్మానించారు.

మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఎంపీడీవోలు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అధికారులకు కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం గొప్పదని, కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని వారు అభిప్రాయపడ్డారు.

అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవోలను కలెక్టర్ అభినందించారు.

కార్యక్రమంలో ఎంపిడిఓలు లక్ష్మీకాంత్, గజానన్, నీరజ్ కుమార్, రాధ, అరుణ, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారును పరిశీలించిన అదనపు కలెక్టర్ వీరారెడ్డి





**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** భువనగిరిలోని రైతు బజారును జిల్లా అదనపు కలెక్టర్ విరారెడ్డి శనివారం పరిశీలించారు. రైతు బజార్లో నెలకొన్న సమస్యలను స్థానిక అక్కడ వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, వసతుల గురించి మాట్లాడారు. మార్కెట్లో వసతులు కల్పించేందుకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు యాట నాగరాజు, శ్రీనివాసు, భూమయ్య, రాములు, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ లైంగిక వేధింపులకు మోసాలకు దూరంగా ఉండాలి

**సైబర్ క్రైమ్ ఏసిపి కలకోట గిరి కుమార్**



**వరంగల్, అక్షిత బ్యూరో:** అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని ఆన్లైన్లో అపరిచిత వ్యక్తులతో సంబంధాలు ఏర్పాటు చేసుకుంటే అన్ని విధాల నష్టపోతమని వరంగల్ సైబర్ క్రైమ్ ఏసిపి కలకోటగిరి కుమార్ అన్నారు.

చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా ఆన్లైన్ మోసాల పైన స్వచ్ఛంద సంస్థలకు వివిధ ప్రభుత్వ శాఖలకు పాఠశాలలకు కళాశాల విద్యార్థులు సివిల్ సొసైటీ ఆవేర్నెస్ కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్న కార్యక్రమంతో భాగంగా శనివారం హైదరాబాదులోని ఎస్వీఆర్ కన్వెన్షన్ హాల్లో గెలుపు కార్యక్రమం నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న చైల్డ్ అడ్వకేట్లు స్వచ్ఛంద సంస్థలు పాఠశాలల ప్రతినిధులు ఇలాంటి ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బాధ్యులు విచ్చేసిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ సైబర్ క్రైమ్ ఎసిపి గిరి కుమార్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో ఆన్లైన్ సంబంధాలు పెట్టుకోవడం వల్ల లైంగిక వేధింపులు ఆర్థిక నేరాలకు గురికావాల్సి వస్తుందని అనవసరకు లింకులు ఓపెన్ చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు గురికావడమే కాకుండా చెట్టదిత్య నేరం చేసిన వారు అవుతారని ఈ సందర్భంగా తెలియని లింకులను ఓపెన్ చేయవద్దని తెలియని వ్యక్తులతో పరిచయాలు సంబంధాలు కొనసాగించవద్దని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు సుబ్రత్ పాండే, ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్ట్ డైరెక్టర్ భక్తుల కరుణ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, డిసిపిఓ ప్రవీణ్ కుమార్ సిడబ్ల్యూసి చైర్ పర్సన్ నాగవాణి, సభ్యులు డా, ఆకులపల్లి మధు, డాక్టర్ పరికి సుధాకర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు స్వర్ణ భారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పాలడుగుల సురేందర్ డాన్ భాస్కో అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ కుమార్, హాజీ ఇమామ్, కిలా వరంగల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శైలేందర్,యూత్ అడ్వకేట్ లు పాల్గొన్నారు.

# పాఠశాలకు పోడియం ను అందజేసిన మొదటి వార్డ్ మెంబర్..




**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** మూడో శనివారం పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశాన్ని నర్మెట్ట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం ఫుడ్ ఫెస్టివల్ ఆహార దినోత్సవం ఘనంగా నిర్వహించాము.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు వారి వారి ఫుడ్ ఐటమ్స్ ని పాఠశాలకు తీసుకువచ్చి ప్రదర్శించారు. వారు తయారు చేసినటువంటి ఆహార పదార్థాల వివరాలు తయారు చేసిన విధానాన్ని ఒకరికొకరు షేర్ చేసుకోవడం జరిగిందనీ సమ్మేటివ్ పరీక్షల్లో ఒకటి రెండు మూడు గ్రేడులు ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు తల్లిదండ్రుల చేత బ్యాడ్జీలను అలంకరింప చేశామన్నారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన పేరెంట్ గ్రామ వార్డ్ మెంబర్ నాగిని శ్రీహరి స్రవంతి దంపతులు పాఠశాలకు పోడియంను అందించారనీ ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. వారికి పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ లింగంపల్లి రజిత. కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు తహసిన్ సుల్తానా, అర్షద్ సునీత,లలిత నిర్మల, కవిత లు తదితరులు పాల్గొన్నారు.

# "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్" వినియోగించుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** యాసంగి పంటకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్"ను ప్రవేశపెట్టిందని వలిగొండ మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి తెలిపారు. డిసెంబర్ 20 నుంచి రైతులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీతో యాప్లో లాగిన్ అయి. అందుబాటులో ఉన్న సొసైటీలు లేదా ఎరువుల డీలర్ల వద్ద యూరియా బస్తాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పంట విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణీత కాల వ్యవధిలో బుకింగ్ అవకాశం ఉంటుందని తెలిపారు. పాసుబుక్ లేని రైతులు ఆధార్ ద్వారా, కౌలు రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా పొందవచ్చని, డీలర్లు రోజు వారీ స్టాక్, అమ్మకాల వివరాలను తప్పనిసరిగా యాప్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. సాధారణ పద్ధతిలో యూరియా పంపిణీ ఉండదని, రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని తప్పనిసరిగా బుకింగ్ చేయాలని కోరారు. బస్తాలను బుకింగ్ చేసుకున్న 24 గంటల లోపు ఎరువులను తీసుకెళ్లాలని లేనియెడల క్యాన్సిల్ చేయబడతాయని తెలిపారు. సందేహాల నివృత్తికి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధి కారులను సంప్రదించాలని సూచించారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

### కలెక్టర్ సి. నారాయణరెడ్డి



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## యూరియా ఇక సులభతరం

### వ్యవసాయ అధికారి డి.సైదానాయక్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండల పరిధిలోని ఎరువుల దుకాణాల వద్ద శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఇంచార్జీ ఏడిఏ, మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ మాట్లాడుతూ రైతులు యూరియాను సులభంగా త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులు తెలుసుకొని, యాప్‌లోనే బుకింగ్ చేసుకుని, సంబంధిత షాప్ వద్ద ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్‌తో హాజరై సులభంగా యూరియాను పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని, యూరియా బ్లాక్ మార్కెట్‌కు అవకాశమే ఉండదన్నారు. యాప్ వినియోగంపై ఎలాంటి సందేహాలున్న రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు.

అదే విధంగా ఎరువుల డీలర్లు ఈ-పాస్ ఆధారంగా యూరియా విక్రయించాలని, రోజువారీ రికార్డులను అప్డేట్ చేస్తూ ఉండాలని, లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కెటిఆర్ ను కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు తారకరామారావును శనివారం నందినగర్ లోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకర్గ సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్ మర్యాదపూర్వకంగా కలిసి శబరిమల అయ్యప్ప ప్రసాదం అందజేశారు. స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా అభినందనలు తెలుపుతూ బి ఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం కోసం పల్లె నుండి పట్టణం వరకు క్యాడర్ కష్టపడి పనిచేస్తుందని గుర్లతిరుమలేష్ ఈ సందర్భంగా కె టి ఆర్ కి తెలియజేశారు.

## వయోవృద్ధుల సంక్షేమం కొరకు

# న్యాయ సేవలు

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో గల ఆర్డీఓ కార్యాలయంలో శనివారం వృద్ధుల సంక్షేమం కొరకు ఏర్పాటుచేసిన న్యాయ సేవల శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదతో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "తల్లిదండ్రులు మరియు వృద్ధుల సంరక్షణ - మన సామాజిక మరియు చట్టపరమైన బాధ్యత అని తెలిపారు.

ఈ ఉచిత న్యాయ సేవా శిబిరం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది మన ఇంట్లో ఉన్న వృద్ధులకు మనం ఇచ్చే భరోసా. వృద్ధులలో ఆత్మగౌరవం తగ్గకూడదని, నేటి సమాజంలో మారుతున్న జీవనశైలి వల్ల చాలామంది వృద్ధులు ఒంటరితనాన్ని, నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం 2007లో "తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం" తీసుకువచ్చిందని తెలిపారు.

వృద్ధులు పోషణ పొందే హక్కు, ఆస్తి రక్షణ, తక్షణ పరిష్కారం మొదలగు హక్కులు కలిగి ఉన్నారని వివరించారు.ఏవైనా సమస్యలు ఉంటే నిర్భయంగా ఈ న్యాయ సేవా శిబిరమును సంప్రదించి, ఉచిత న్యాయ సలహాలు పొందాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, వృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వారికి అవసరమైన న్యాయ సహాయం సకాలంలో అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, ఆర్.డి.ఓ. టి.సుమ, డి.ఏ.ఓ.ఫణి కుమార్, న్యాయవాది యస్.కుమార్, పారా లీగల్ వాలంటీర్ ఆలేటి.దార్వస్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు మల్లారెడ్డి, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## మాహత్మ గాంధీ పేరుని తొలగించడం సరైన నిర్ణయం కాదు

### సామాజిక విశ్లేషకులు గాదరబోయిన లింగయ్య



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** 2004వ సంవత్సరములో కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన యూపీఏ వన్ ప్రభుత్వం. నిరుపేదలైన గ్రామీణ ప్రజలకు కనీసం 100 రోజులైనా పని కల్పించి వారిని ఆదుకోవాలి అనే సంకల్పంతో ఆనాటి యూపీఏ వన్ ప్రభుత్వం 2005 వ సంవత్సరంలో భారత పార్లమెంటులో చట్టం చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2005 గా ప్రజల్లోకి తీసుక రావడం జరిగింది అని తిరుమలగిరి పట్టణం సామాజిక విశ్లేషకులు గాదరబోయిన లింగయ్య ఎంఏ, బి పి టి అన్నారు. ఈ పథకం ద్వారా పేదవారికి సంవత్సరంలో కనీసం 100 రోజులైనా పని కల్పించాలి అనే దృఢ సంకల్పంతో తీసుకురావడం జరిగినది.

ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కార్డు కలిగిన వారు సుమారుగా 12: 50 కోట్ల మంది లబ్ది పొందుతున్నారు. ఈ పథకం ద్వార చెల్లించే ప్రతి రూపాయి నాటి నుండి నేటి వరకు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. పేదల గుండెల్లో నిలిచిపోయిన ఈ పథకం నేడు కేంద్ర ప్రభుత్వం ఆ పేరును మార్చి విబి జి రామ్ జీ గా పేరు మార్చడం. మాహత్మ గాంధీ పేరుని తొలగించడం సరైన నిర్ణయం కాదు గ్రామ స్వరాజ్యం రావాలి గ్రామాలు బాగుపడాలంటే గ్రామపంచాయతీలు ఏర్పడాలి అని ఆనాడు పంచాయతీరాజ్ వ్యవస్థకు మూల రూపకం మహాత్మా గాంధీజీ అలాంటి మహనీయుని పేరు మార్చి హిందీ భాషా పరులకు నిలయమైన విబి జీ రాం జీ అని పేరు పెట్టడం మాత్మ గాంధీని కించపరచినట్లే అవుతుంది.

100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం సరి అయినది కానీ ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలి. అంతే కానీ 60:40 నిష్పత్తిని నిర్ధారించడం సరియైనటువంటిది కాదు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు నిర్ధారించిన కొత్త పేరును తొలగించి పాత పేరు అయినటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించవలసిందిగా దేశవ్యాప్తంగా ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తులను పరిగణలోనికి తీసుకోవాల్సిందిగా కోరారు.

## ధనుర్వాసం పురస్కరించుకొని గోదాదేవి పల్లకి సేవ నగర సంకీర్తన



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో ధనుర్వాసం పురస్కరించుకొని గోదాదేవి ఆండాలు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం నగర సంకీర్తన గ్రామంలో ప్రధాన వీధులలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి పురాతన దేవాలయం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి రామాలయం రేణుక ఎల్లమ్మ ఆలయాల గుండా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు అక్కడినుండి వికాస్ ఫంక్షన్ హాల్ వరకు అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాలు కొనసాగాయి ఈ కార్యక్రమాలు ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు నిత్యానందం, రామాలయ అర్చకులు జేల్లా నిరంజన్, రామన్నపేట చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంజనేయ స్వామి ఆలయ భజన మండలి భక్త బృందం గ్రామ మహిళలు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ధనుర్వాసం ఎంతో పవిత్రమైన మాసమని దైవానికి ఇష్టమైన మాసమని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఉదయం సాయంత్రం దీపారాధన చేస్తూ ఆలయాల సందర్శన భగవంతుని దర్శనాలు ఎంతో శ్రేష్టమని ఆ రకంగా దైవ కార్యక్రమాలు నిర్వహించాలని ఈ గ్రామంలో గోదాదేవి పల్లకి సేవ నిర్వహించడం ఈ గ్రామానికి ఎంతో శ్రేష్టమని ఆ అమ్మవారి కృపా కటాక్షములు ఈ గ్రామ ప్రజల పైన పాడి పంటల పైన ప్రతి ఒక్కరికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగజేస్తుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి మాల ధరలు ఆంజనేయ స్వామి భక్త బృందం సీతారామచంద్రస్వామి భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి



### జి రామ్ జి ఉపాధి బిల్లును ఉపసంహరించుకోవాలి

### బిల్లు ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలియజేసిన సిపిఎం

**కొమురవెల్లి అక్షితన్యూస్:** కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో జి రామ్ జి ఉపాధి బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. పాత బిల్లుకు సంబంధించి మహాత్మా గాంధీ పేరు మాత్రమే మారుస్తున్నామని ఇది మెరుగైనటువంటి బిల్లు అని 100 రోజుల పని 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు ద్వారా ఈరోజు ఇచ్చిందని అన్నారు. జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని వారు విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చటమే అన్నారు. దీనివల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు.పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్నికూడాఈబిల్లులోఎత్తివేశారని,ఇదికాంట్రాక్టర్లకుఅనుకూల మైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల సపోర్టుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని వారు అన్నారు.తక్షణమే జీ రామ్ జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, నాయకులు ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, తాడూరి ప్రశాంత్, మల్కాని కనకయ్య, ఎండీ గోరేమియా, తాడూరిప్రవీణ్, తాడూరి భారత్ కుమార్, నీల ప్రవీణ్, చింతల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మీద కేసులు ఎత్తేయాలి

### కెంచ్ నారాయణ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి



**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** నారాయణపేట జిల్లా కేంద్రంలో విద్యార్థుల సమస్యల మీద పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద జర్నలిస్టుల మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలి అని డిమాండ్ చేశారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ్ నారాయణ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకపక్క విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులకు న్యాయం కోసం పోరాడుతున్న విద్యార్థి సంఘాల నాయకుల మీద కేసులు పెట్టడం దారుణం, వారి స్వలంబన కోసం కాకుండా విద్యార్థుల కోసం పోరాడుతుంటే ఆర్టీసీ వారు కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదుఅని అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు, మరోపక్క ప్రతి సమస్యను ప్రజల సమస్యలుగా మార్చుకుంటూ ప్రజల కోసం ప్రజా సమాచారం కోసం విద్యార్థుల సమస్యలను సమాజానికి తెలియాలని చెప్పి వార్తలు కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల మీద కేసులు పెట్టాలని ఆదేశించడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా వారు తీరు మార్చుకొని విద్యార్థి సంఘాల నాయకులు మీద జర్నలిస్టుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు , లేకపోతే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తరఫున జర్నలిస్టుల కు విద్యార్థి సంఘాల నాయకుల తరఫున పార్టీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తి తో అయ్యప్ప స్వామి ఆలయంలో మొక్కలు నాటే కార్యక్రమం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా చందానగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్తులతో కలిసి మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి , గురుస్వామి సత్యం, ప్రసాద్ స్వాములు.ఈ సందర్భంగా నవతా రెడ్డి , ప్రసాద్ స్వామి మాట్లాడుతూ మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమం లో అయ్యప్ప స్వాములతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని మొక్కలు పెట్టడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా మన యువతరం మీద ఉంది అన్నారు. రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి వాతావరణం అని అన్నారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గ్రరెపల్లి సతీష్, శ్రీకాంత్, మిద్దెల మల్లారెడ్డి, సంగారెడ్డి, నగేష్ రెడ్డి,రాజు, సునీత, అనంత్ రెడ్డి అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యాప్‌తో ఎరువుల సరఫరా

### మండల వ్యవసాయ అధికారి హర్షిత



**తిరుమలగిరి(సాగర్), అక్షిత న్యూస్ :** ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులు సరఫరా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హర్షిత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ దుకాణాలు మరియు పరపతి సంఘాల వద్ద బారులు తీరకుండా యాప్ ద్వారా ఇంటి నుంచే యూరియా కొనుగోలు చేసే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఎరువుల అమ్మకంలో ప్రవేశపెట్టబోతున్న నూతన విధానంపై వ్యవసాయ శాఖ అధికారులకు, అధికృత ఎరువులు వ్యాపారులకు గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రేపటి నుంచి ఈ విధానం అందుబాటులోకి వస్తుందని ఎరువుల విక్రయాలు ఈ యాప్ ద్వారానే జరగనున్నాయని అన్నారు. మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయవలసి ఉంటుంది. రైతు యొక్క సాగు విస్తీర్ణం, సాగు చేసే పంట ఆధారంగా ఎరువుల సరఫరా ఉంటుంది. రైతులు యాప్ లో తమకు సౌకర్యంగా ఉన్న అధికృత డీలర్ లేదా సహకార సంఘాన్ని ఎంపిక చేసుకోవచ్చు. యూరియాని బుక్ చేసుకున్న తర్వాత బుకింగ్ ఐడి వస్తుంది. ఐడితోపాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ తీసుకొని ఎంపిక చేసుకున్న దిగులరు లేదా సహకార సంఘం దగ్గరకు వెళ్లి యూరియా తీసుకోవచ్చు. ఈ యాప్ ద్వారా యూరియా సరఫరా 4 విడుదలగా విభజించబడింది. ఎకరం ఉన్న రైతుకు ఒకే విడత యూరియా అందుతుంది. 2-5 ఎకరాలు ఉన్నవారికి రెండు విడతల్లో అందుతుంది. 5-20 ఎకరాలకు మూడు విడతల్లో మరియు ౧20 ఎకరాలకు నాలుగు విడతల్లో ఎరువుల సరఫరా ఉంటుంది. చరవాణిలోని ప్లే స్టోర్ నుంచి 'ఫర్టిలైజర్ యాప్' ను డౌన్లోడ్ చేసుకోవాలని యాప్ లో సంబంధిత రైతు పట్టాదారు పాసుపుస్తకం సంఖ్యను నమోదు చేయగానే ఆధార్ కు లింక్ చేసిన నంబర్ కు ఓటిపి వస్తుంది. దీనిని నమోదు చేయగానే రైతు భూవిస్తీర్ణం సాగు చేసిన పంటల వివరాల ఆధారంగా ఎన్ని బస్తాల యూరియా లభ్యమవుతుందో కనిపిస్తుంది. రైతు తమకు కావలసిన డీలర్ దగ్గర నుంచి ఎరువుల బస్తాలను బుక్ చేసుకోవచ్చు.యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడంలో ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖను సంప్రదించాలన్నారు.


www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## 23న గవర్నర్ రాక

### గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిసెంబర్ 23న పర్యటించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో గవర్నర్ పర్యటనకు సంబంధించి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఆర్డీఓ ఉమాదేవి, డీఎంహెచ్ సాయి నాథ్ రెడ్డి పలు జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సుమారు 3.30 గంటలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జిల్లా కేంద్రానికి చేరుకుంటారని.. పలు రంగాలకు చెందిన ప్రముఖులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొననున్నారని తెలిపారు. ప్రోటోకాల్, బందో బస్తు, స్టాళ్ల సందర్శన, డయాస్, సౌండ్ సిస్టమ్, కరెంట్ సరఫరాలో ఎలాంటి తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## యాప్ బుకింగ్ వద్దు సోసైటి మరియు డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు



**అక్షిత న్యూస్ మునగాల:** రబీ సీజన్ డిసెంబర్ 20 తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తక్షణమేఈఆలోచననుఉపసంహరించుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువు రాని రైతులుస్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పోందడం కష్టం అవుతుంది అని అన్నారుపంటలకు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్లు ద్వారా యూరియా బుక్ చేస్తే వారం పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుంది అని అన్నారు. గతం లో లాగా సోసైటి లు, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు, పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని కోరారు లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతంచేస్తామని హెచ్చరించారు

# డాక్టరేట్ అవార్డు అభినందనీయం




### డాక్టర్ వృత్తి పవిత్రమైనది

### డా.రవీంద్ర యాదవ్, కృష్ణంరాజు

**కొడంగల్, అక్షిత ప్రతినిధి :** ఆర్ఎంపి డాక్టర్ హనుమంతు కు డాక్టరేట్ అవార్డు రావడం అభినందనీయమని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ ఎం.కృష్ణంరాజు లు అన్నారు.కొడంగల్ లో ఆర్ ఎం పి డాక్టర్ గా సేవలు అందిస్తున్న హన్మంతు కు ఇటీవల గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేసిన సందర్భంగా శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హన్మంతు కు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా డాక్టర్ రవీంద్ర యాదవ్, కృష్ణంరాజు లు మాట్లాడుతూ, వైద్య వృత్తి పవిత్రమైనదని, వైద్య సేవలో ప్రజల మన్ననలు పొందిన హన్మంతు డాక్టరేట్ అవార్డు పొందడం గర్వకారణమని కొనియాడారు.అవార్డులు ఊరికే ఎవరికి పడితే వారికి రావని, విధినిర్వహణలో ప్రావీణ్యం ఉన్నవారికే అందుతాయని అన్నారు.అవార్డులు సమాజం లో గుర్తింపు నిస్తాయని, బాధ్యతలను పెంపొందిస్తాయని అన్నారు.

**ఉచిత వైద్యమే - డాక్టరేట్ కు తీసుకెళ్ళింది: డాక్టర్ హన్మంతు**

ఆర్ ఎంపి వైద్యునిగా కొనసాగుతున్న హన్మంతు నాటు వైద్యం అందించడంలో కూడా పేరుగాంచిన వ్యక్తి.ఎంతోమంది కి నాటు వైద్యం అందించి రోగి విముక్తి చేసిన హన్మంతు,ఓ విశ్రాంత ఆర్మీ ఉద్యోగి కి మూడు నెలల పాటు ఉచితంగా వైద్యసేవలు చేసి వ్యాధిని తగ్గించారు.తనకు వైద్యం చేసి రోగాన్ని తగ్గించిన హన్మంతు వైద్యవృత్తిలో నైపుణ్యాన్ని గుర్తించిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి తనకు ఉన్న పరిచయస్తుల ద్వారా డాక్టరేట్ అవార్డు కు సహకరించినట్లు హన్మంతు అంటున్నారు.ఈవిధంగా తను అందించే నాటు వైద్యం ప్రతిభ ను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు తనకు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసినట్లు హన్మంతు తెలిపారు. ఈకార్యక్రమంలో సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఆర్.నరేష్ కుమార్, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థాన పీఠాధిపతి నర్సింలు గౌడ్, జనగామ ఆశ్రమ పీఠాధిపతి అనంతయ్య స్వామి, ఆర్ ఎంపి డాక్టర్ లు సంఘం అధ్యక్షుడు డాక్టర్ మనోజ్, మెడికల్ నిర్వాహకులు శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు యు.రమేష్ బాబు,మాజీ సర్పంచ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆశీర్వాదంతో సంజీవరెడ్డిని వరించిన విజయం

**మహాదేవపూర్, అక్షిత ప్రతినిధి:** సుదీర్ఘ నిరీక్షణ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెట్టుపల్లి సర్పంచి పదవి వెన్నపురెడ్డి సంజీవరెడ్డిని వరించింది. తన ప్రత్యర్థి పై 94 ఓట్ల తేడాతో విజయం సాధించి మంత్రి శ్రీధర్ బాబు నమ్మకాన్ని నిలబెట్టారు.

మంథని నియోజకవర్గం మహాదేవపూర్ మండలం మెట్టుపల్లి గ్రామంలో జరిగిన సర్పంచి ఎన్నికల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెన్నపురెడ్డి సంజీవరెడ్డి ఘన విజయం సాధించారు. తన ప్రత్యర్థిపై 94 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సంజీవరెడ్డి, ఆ పార్టీలో తెలుగు యువత నాయకుడిగా, మండల అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పనిచేసి గ్రామ ప్రజలకు అనేక సేవలు అందించారు. అయితే తగిన అవకాశాలు రాకపోవడంతో అనంతరం బీఆర్ఎస్‌లో చేరినా ఆశించిన ఫలితం దక్కలేదు.

2024 ఎన్నికలకు ముందు ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు గారి పాలన నచ్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంపై నమ్మకంతో, శ్రీధర్ బాబు గారి పిలుపుమేరకు ఎలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ పార్టీలో



చేరారు.

కన్నెపల్లి స్థానం జనరల్ కావడంతో, సంజీవరెడ్డి సామర్థ్యాన్ని గుర్తించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆయనకు సర్పంచి అభ్యర్థిగా అవకాశం కల్పించారు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థులు మోసాలకు ప్రయత్నించినా, వెనుక ఉన్న కుట్రలను తిప్పికొట్టుతూ, మంత్రి గారి మాటను నిలబెట్టుకుంటూ సంజీవరెడ్డి సర్పంచిగా విజయం సాధించారు.

సంజీవరెడ్డి విజయంతో అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన మంత్రి శ్రీధర్ బాబు గారికి, తెలంగాణ ప్రదేశ్ కమిటీ ప్రధాన కార్యదర్శి శీను బాబు గారికి కృతజ్ఞతలు తెలిపారు. తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికై తన శాయశక్తుల పనిచేస్తానని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని అన్నారు.

# సురక్షిత డ్రైవింగ్‌తో ప్రమాదాలకు చెక్

## జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు- 2026ను విజయవంతంగా నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** సురక్షిత డ్రైవింగ్ విధానంతో రహదారి ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శనివారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ డిజి మహేష్ భగవత్ లతో కలిసి హైదరాబాద్ నుంచి రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కలుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రహదారి భద్రత నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో అధికారులను, ప్రజలను పెద్ద



ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. రహదారి నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని పేర్కొన్నారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. రహదారులపై తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తిస్తూ, తగు రక్షణ చర్యలను చేపట్టాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాహన చోదకులందరూ సీట్ బెల్ట్, హెల్మెట్ లు ధరించేలా పర్యవేక్షణ ఉంచాలని మంత్రి తెలిపారు.

ఈ వీసీ లో భాగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ కేవలం నెల రోజులకే పరిమితం కాకుండా, అనునిత్యం నిర్వహించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. యాంటీ డ్రంక్ అండ్ డ్రైవ్ అవగాహన శిబిరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సగటున రోజుకు 18 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సీట్ బెల్ట్, హెల్మెట్, సురక్షిత డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పర్యవేక్షణ వంటి అంశాలపై కఠినంగా వ్యవహరించడం ద్వారా ప్రమాదాలను తగ్గించగలుగుతాము అని అన్నారు. రహదారి నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రజలు, అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. విద్యార్థుల్లో రహదారి నియమాల పట్ల అవగాహన కలిగేలా వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, రక్షణ చర్యలు, సూచికలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని వివరించారు. పట్టణంలో ప్రధాన కూడళ్ళు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రదేశాలలో ప్రమాదాలు నివారించేలా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి లేని వాహనాలను గుర్తించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తరచూ రహదారి ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో రక్షణ చర్యలు సూచికలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. అనుకోకుండా రోడ్డు ప్రమాదాలకు గురై, ఆసుపత్రిలో చేరిన వారికి వెంటనే మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, రవాణా శాఖ అధికారి దుర్గాప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలుకే మొబైల్ యాప్

## యూరియా ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** యూరియా ఫెర్టిలైజర్ బుకింగ్ మొబైల్ యాప్ పై ఫరూక్నగర్ మండల పరిధిలోని షాద్నగర్ మార్కెట్ యార్డులో షాద్నగర్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎరువుల దుకాణాల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా, రైతులు తమ ఇంటి నుండి స్మార్ట్ ఫోన్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవచ్చని సూచించారు. వచ్చే సోమవారం నుండి రైతులు తప్పనిసరిగా ఈ యొక్క ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే యూరియాను బుక్



చేసుకోవాలని సూచించారు. యాప్ లో మొబైల్ నెంబర్ తో ఓటీపి ద్వారా లాగిన్ అవ్వగానే పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్ లేదా ఆధార్ నెంబర్ నమోదు చేసిన తర్వాత పంట వివరాలు, విస్తీర్ణం నమోదు చేసి బుక్ చేసుకోవాలని తెలిపారు. బుకింగ్ పూర్తయిన తర్వాత రైతు మొబైల్ కు ఒక ఐడి వస్తుంది. ఆ ఐడి ని సంబంధిత డీలర్ కు చూపించి నిర్ణీత సమయంలో యూరియా పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆసరా

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అయ్యవారిపల్లిలో నోట్ బుక్స్ పంపిణీ



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఆధ్వర్యంలో ఫరూక్నగర్ మండల్ అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలలో మరియు లాల్ సింగ్ తండా పాఠశాల ఉప్పరిగడ్డ తండా విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గందే సురేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 25 వేల నోటుబుక్స్ షాద్ నగర్ ఆర్యవైశ్య వ్యాపారుల సహకారంతో పంపిణీలో భాగంగ శనివారం అయ్యవారిపల్లి గ్రామంలో నోట్ బుక్స్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా బుక్స్ కమిటీ చైర్మన్ మరియు ఫరూక్నగర్ మండల అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ మాట్లాడుతూ తన పుట్టిన రోజున గ్రామంలో బుక్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు అనుమరి మురళి, మండల కార్యదర్శి బండారు శంకర్, మండల కోశాధికారి గజవాడ యశ్వంత్, జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్పెద్ది శ్రీనివాస్, జిల్లా యువజన సంఘం కోశాధికారి మరియు సామాజిక కార్యకర్త నీల రవీందర్, పాఠశాల హెడ్ మాస్టర్ సహన, చంద్రశేఖర్ టీచర్, నర్సింగ్ తండా పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, సంపత్ కుమారి, ఉప్పరిగడ్డ తండా టీచర్ అనూష, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ధర్మారం కోతి దేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు

## బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** లక్ష్మణ చందా మండలం ధర్మారం గ్రామంలో కోతి దేవుని ఆలయాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జమాల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, మల్లేష్, శంకర్, పీచర సర్పంచ్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ వినీత్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పేరు మార్పు రద్దుకు కుట్ర

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

### ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పిలువు మేరకు శనివారం స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి అంబేత్కర్ విగ్రహం వరకు నల్ల బ్యానర్ తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేత్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకం పోరాడి సాధించుకున్నామని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ పథకానికి పేరు మార్చడంతో పాటు ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని




ఆరోపించారు. పేదల పొట్ట కొట్టేందుకు కేంద్రం కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చారన్నారు. మహాత్మా గాంధీ పేరు తీసేసి వీర్ జీ రామ్ జీ పేరు పెట్టడం సరైనదికదన్నారు. ఉపాధి పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ఈ పథకం లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ పథకం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఉద్యమాలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలతోనే ప్రజా వ్యతిరేక విధానాలు అడ్డుకోగలుగుతామన్నారు. అదేవిధంగా కార్మికుల హక్కులను కాలరాసేందుకు నాలుగు కొత్తగా లేబర్ కోడ్లు తీసుకొచ్చారని విమర్శించారు. ఆ చట్టాల వల్ల కార్మికుల సంక్షేమ పూర్తిగా నిర్వీరం అవుతుందన్నారు. కార్మిక, కర్షక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన ఉద్యమాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటి సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరశురాములు, సంత్యనారాయణ రావు, సర్పంచ్ బొగ్గరపు కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు, ఉర్మిళ, నాయకులు కోటిరెడ్డి, గోవర్ధనా, కూన్రెడ్డి వెంకట్రెడ్డి, అరుణ, రామకృష్ణ, సూర్యం, శ్రీనివాస్,□ సుకన్య, కోడిరెక్క మల్లయ్య, మంద రాజు, బిఎం.నాయుడు, లక్ష్మీనారాయణ, దేశిరంనాయక్, దేవయ్య, పాపిరెడ్డి, జగన్, క్రాంతి, ఏసు పాల్గొన్నారు.

## మల్లన్న చెరువు డ్రైనేజీ నీరుతో కాలుషితం



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** ప్రముఖ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఉన్న మల్లన్న చెరువు డ్రైనేజీ నీరు కలువడం వల్ల పూర్తిగా కలుషితం అవుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు సుమారు 2కోట్లరూపాయలతో మల్లన్నచెరువునుసుందరీకరణ చేయడం జరిగింది. మల్లన్న చెరువును తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలతో నింపడం జరిగిందని అన్నారు.కానీ ఆలయ సమీపంలో ఉన్న గృహాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు మల్లన్న చెరువులో కలిసి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది అని అన్నారు.రానున్న మల్లన్న జాతరఉత్సవాలుసమీపిస్తున్న తరుణంలోఆలయఅధికారలు గ్రామ పంచాయతీ పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శించారు.వెంటనే మల్లన్న చెరువును పరిశీలించి శు ద్ధమైన నీరును భక్తులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీఅధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బైరి హరీష్, ఓరుగంటి శ్రీకాంత్, మేకల నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రి అర్బన్ పార్కులో వన్య ప్రాణులకు తాత్కాలిక భద్రతా చర్యలు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మరియు సత్తుపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారి వి. మంజుల ఆదేశాల మేరకు సత్తుపల్లి లోని నీలాద్రి అర్బన్ పార్క్ కి ఉత్తరం వైపు అనగా జలగం నగర్ వైపు ఉన్న తక్కువ ఎత్తు గోడ (లో లెవెల్ వాల్) వెంట శాశ్వత గోడ నిర్మాణ పనులు చేపట్టేవరకుతాత్కాలికంగా గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టబడుతున్నాయి.ఈ గ్రీన్ ఫెన్సింగ్ ద్వారా వన్య ప్రాణుల సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ చేపట్టడం జరుగుతుంది.శాశ్వత గోడ నిర్మాణ పనులు మరియూ యానిమల్ రెస్క్యూ సెంటర్ ఏర్పాటు సింగరేణి సంస్థ చేత చేపట్టబడటం జరుగుతుంది.మరియు అటవీ ప్రాంతంలో అక్రమంగా ప్రవేశించి వన్యప్రాణి నేరానికి పాల్పడిన వాహనాన్ని కార్ నెంబర్ టి.ఎస్28 బి 5559 అటవీ అధికారులు సీజ్ చేయడం జరిగింది. ఈ ఘటనపై వన్యప్రాణి సంరక్షణ చట్టం,1972 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## చలి నుంచి రక్షణకు మంకీ క్యాప్‌లు

### రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం(కలెక్టరేట్) లో.పని చేసే క్యాజువల్ వర్కర్ లకు శనివారం రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ చలి నుండి రక్షణకు మంకీ క్యాప్ లు అంద చేశారు.కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో ధ్యాన అవగాహన ప్రదర్శన

### ప్రతిరోజు ధ్యానం చేస్తామని ప్రతిజ్ఞ

### పాల్గొన్న ధ్యాన సంస్థలు, విద్యార్థులు, స్వచంద సంస్థలు

### నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం.




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ప్రపంచ ధ్యాన దినోత్సవం (డిసెంబర్ 21) పురస్కరించుకొని శనివారం సత్తుపల్లి లో ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థలు, స్వచంద సంస్థలు ఆధ్వర్యంలో ధ్యాన అవగాహన ప్రదర్శన పెద్ద ఎత్తున జరిగింది. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి పాత సెంటర్ వరకు ఈ ప్రదర్శన జరిగింది. అనంతరం ప్రపంచ ధ్యాన దినోత్సవ ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిరోజూ ధ్యానం చేస్తానని, మనసు ప్రశాంతంగా, సానుకూలంగా ఉంచుతామని,భావోద్రేకాలను నియంత్రించుకుంటానని, శాంతి, సామరస్యంతో ఆరోగ్యకరమైన జీవితం గడిపేందుకు కృషిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.సప్తరుషి మార్క్ బా పిరమిడ్ ధ్యాన మందిరం, రామచంద్ర మిషన్, రామకృష్ణ యోగా సమితి, బ్రహ్మకుమారిస్, సత్య సాయి సేవా సమితి , సత్తుపల్లి లయన్స్ క్లబ్ తదితర ఆధ్యాత్మిక సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ధ్యానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం కోసం2024 సంవత్సరం నుంచి డిసెంబర్ 21 న ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సత్తుపల్లిలో అవగాహన ప్రదర్శన జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ధ్యాన, ఆధ్యాత్మిక ప్రముకులు మాట్లాడుతూ... ధ్యానం మనసును శాంతింపజేసి, ఏకాగ్రతను పెంచుతుందని , ఒత్తిడి తగ్గుతుందని, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందనీ పేర్కొన్నారు.నేడు గుడిపాడు రోడ్లో గల పిరమిడ్ ధ్యాన మందిరంలో అన్ని ఆధ్యాత్మిక సంస్థలచే ధ్యాన కార్యక్రమాలు జరగనున్నట్లు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

### సిపిఎం ఆధ్వర్యంలో బిల్లు ప్రతుల దగ్ధం-నిరసన



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి పథకంగా మార్చే బీజేపీ కేంద్ర ప్రభుత్వ కుట్రను గ్రామీణ పేదలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని జీ-రామ్-జీ గా పేరు మార్చి రాష్ట్రాల వాటా పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ ఆర్థిక తోడ్పాటున అందిస్తున్న ముఖ్యమైన పేదల చట్టాన్ని నేరుగారిచే విధంగా బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులే ఈరోజు గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా చంపుతున్నారని అన్నారు. ఈ బిల్లును పార్లమెంటులో చర్చ లేకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ఆమోదించారు. ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం కూడా ఇవ్వలేదు. సెలెక్ట్ కమిటీకి పంపాలన డిమాండ్ ను తిరస్కరించారు. ఇది పూర్తిగా నియంతృత్వ పద్ధతిలో చట్ట నిర్మాణం చేసినట్టే అన్నారు. పేదల కంచంలో మట్టి పోసి ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే బిజెపి విధానాలను గ్రామీణ ప్రజలు తిరస్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, భావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,తొలుపునూరి శ్రీనివాస్, గంటపాక శివకుమార్, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, గుండాల ప్రసాద్,ఉప సర్పంచ్ ముక్కముల మల్లేష్,మేడి ముకుందం,అప్పం సురేందర్, బావండ్లపల్లి సత్యం,గంటెపాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.